TELANGANA OPEN SCHOOL SOCIETY

# MODEL QUESTION PAPER

## SSC

aglasem.com

ఎస్.ఎస్.సి. (TOSS)

# మాదిరి ప్రశ్నాపత్రం

216 – T (TS)

రిజిస్ట్రేషన్ నం. : .....

(A)

## గృహ విజ్ఞాన శాస్త్రము

## పార్టు – ఎ & బి

సమయం : 3 గంటలు

గరిష్ఠ మార్కులు : 100

## పార్టు – ఎ

సమయం : 2½ గంటలు

మార్కులు : 80

*సూచనలు : 1)* పార్టు 'ఎ' లోని అన్ని ప్రశ్నలకు **సమాధానములు** మీకు ఇవ్వబడిన జవాబు పత్రమునందు వ్రాయుము.

*2)* మీరు **సమాధానము** వ్రాయు ప్రశ్నయొక్క **సంఖ్యను** సరిగా సూచించుము.

*3)* సమాధానమును **కొట్టివేతలు** లేకుండా **స్పష్టంగా** వ్రాయుము.

### సెక్షన్ – I

ఈ క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు **8** నుండి **10** వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **(3×5=15 మార్కులు)**

1. గర్భకోశంలోని పిండం పెరుగుదల/మార్పులను గురించి వివరించండి.
2. ఉపకరణాలను సురక్షితంగా వాడుటకు గుర్తుంచుకొనవలసిన విషయాలు ఏమిటి ? వివరించండి.
3. పోషక పదార్థముల యొక్క న్యూనత వలన పిల్లలకు వచ్చే ఏవైనా **3** వ్యాధులను గురించి వ్రాయండి.

### సెక్షన్ – II

ఈ క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు **3** నుండి **5** వాక్యములలో సమాధానాలు వ్రాయండి. **(10×3=30 మార్కులు)**

1. పెరుగుదల, వికాసంలను నిర్వచించి వికాసంలోని రకాలను పేర్కొనుము.
2. ఇంటిలో నీటిని శుద్ధి చేసే పద్ధతులను పేర్కొనుము.
3. వినియోగదారుని సహాయకాలు అనగానేమి ? వినియోగదారునికి అందుబాటులో ఉన్న ఏవైనా నాలుగు సహాయకాలను తెల్పండి.
4. ఆహారంలో పీచు పదార్థముల ప్రాముఖ్యతను తెల్పండి మరియు ఏవైనా మూడు వనరుల పేర్లు వ్రాయండి.
5. మీ కుటుంబ ఆదాయాన్ని పెంచుకొనుటకు ఏవైనా నాలుగు మార్గాలను తెల్పండి.
6. నిర్వీకరణము (డీ ఫార్‌స్ట్రేషన్) యొక్క ఫలితాలు ఏమిటి ?

P.T.O.



schools.aglasem.com
aglasem.com

7. "దుస్సంఘటన" ను నిర్వచించండి. ఇంటిలో మంటలవల్ల కలిగే ప్రమాదాల నుండి తప్పించుకొనుటకు కొన్ని మార్గాలను సూచించండి.
8. జీవన విధాన వ్యాధులు, వాటి నివారణను గూర్చి క్లుప్తంగా వ్రాయండి.
9. వస్త్ర నిర్మాణ సూక్ష్మతలు (టెక్నిక్స్) లను గురించి వ్రాయండి.
10. పుట్టినప్పటి నుండి రెండు సంవత్సరాల వయస్సు వరకు భాషా వికాసం ఏ విధంగా జరుగుతుందో వివరించండి.

## సెక్షన్ – III

ఈ క్రింద ఇవ్వబడిన **అన్ని** ప్రశ్నలకు **ఒకటి** నుండి **రెండు** వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **(10×2=20 మార్కులు)**

1. వర్షపు నీటి సమీకరణ అనగానేమి ?
2. మానవ వనరులు నిర్వచనము ఏమిటి ? ఏవైనా మూడు ఉదాహరణలను ఇవ్వండి.
3. కంఠ సర్పి (డిప్తీరియా) వ్యాధి లక్షణాలను వ్రాయండి.
4. నిర్వహణ విధానంలోని సోపానాలను పేర్కొనుము.
5. ఆరోగ్యవంతమైన శరీరానికి కావలసిన వివిధ రకాల పోషకాలు ఏమిటి ?
6. మూలం ఆధారంగా వస్త్ర తంతువుల యొక్క వర్గీకరణను వ్రాయండి. ఒక్కొక్క దానికి రెండు ఉదాహరణలను ఇవ్వండి.
7. పిల్లలలో వికాసంను ప్రభావితం చేసే కారకాలను ఏవైనా నాలుగింటిని వ్రాయండి.
8. ఒక వ్యక్తి కల్తీ చేయబడిన నూనెను తిన్నట్లయితే ఏమవుతుంది ?
9. విధిని బట్టి ఆహారమును మూడు సముదాయాలుగా విభజించినారు. అవి ఏవి ? క్లుప్తంగా వివరించండి.
10. ఇంటిలో దుస్సంఘటనలు జరగడానికి మూల హేతువులు ఏవి ?

## సెక్షన్ – IV

క్రింది వాటిని విపులీకరించండి. **(3×5=15 మార్కులు)**

1. ఇంటిలో వాడే వివిధ రకాలైన ఆహార పరిరక్షణ పద్ధతులను తెలుపండి. ఆరెంజ్ స్క్వాష్‌ను తయారు చేసే విధానమును విశదముగా వ్రాయండి.
2. నీ తెల్లని నూలు వస్త్రమునకు ఈ క్రింది మరకలు పడ్డాయి. వీటిని ఏవిధంగా తొలగించుతావు ?

   ఎ) గడ్డి  బి) టీ  సి) కూర
3. విద్యుత్ ఉపకరణాలను కొనుగోలు చేయునప్పుడు ఏ ఏ అంశాలను గుర్తించుకోవాలి / ఏ ఏ విషయాలు పరిగణనలోనికి తీసుకోవాలి.

---



schools.aglasem.com
aglasem.com

216 – T (TS)

ఎస్.ఎస్.సి. (TOSS)
మే 2015

రిజిస్ట్రేషన్ నం. : .....

(B)

# గృహ విజ్ఞాన శాస్త్రము

## పార్టు – బి

సమయం : 30 నిమిషములు

మార్కులు : 20

**సూచనలు :** 1) ప్రశ్నా పత్రములోని పార్ట్–**బి** క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు దానిలోనే సమాధానాలను వ్రాయండి.
2) పార్ట్ –**బి** పత్రాన్ని **సమాధాన** పత్రానికి **తప్పనిసరిగా** జతచేయండి.

I. ఈ క్రింది వాక్యములలోని ఖాళీలను పూరింపుము. **(5×1 =5 మార్కులు)**

1) నిర్దిష్టవ్యాధిని ఎదుర్కో గల శరీర సామర్థ్యమును _____ అంటారు.

2) వస్త్రములోనికి నీరు ప్రవేశించకుండా చేయుటకు వాడే సమాపనమును _____ అని అంటారు.

3) గంజి వంటి మలము _____ అనే వ్యాధి లక్షణము.

4) ఒక వ్యక్తి కూర్చొనే లేదా నడిచే తీరును _____ అని అంటారు.

5) వండే ప్రక్రియలో చేసే పోషకాల సంరక్షణను _____ అంటారు.

II. ఈ క్రింది వాక్యములకు **సరైయిన** సమాధానములు గుర్తించుము. **(5×1 = 5 మార్కులు)**

1) నూలు వస్త్రాలు లోపల ధరించే బట్టలకు వాడుతారు. ఎందుకంటే ఇవి బాగా ( )

A) పీల్చుకొంటాయి B) ప్రకాశవంతంగా ఉంటాయి

C) ముతకగా ఉంటాయి D) గట్టిగా ఉంటాయి

2) విషప్రయోగము జరిగిన బాధితుడి చేత ఏమి త్రాగించరాదు ? ( )

A) నీరు B) చల్లనినీరు

C) ఉప్పు మరియు నీరు D) గోరువెచ్చని నీరు

3) నేల కాలుష్యము/మృత్తికా కాలుష్యము ఈ క్రింది వాటిలో దేనివలన జరగదు ? ( )

A) వర్షము B) మల విసర్జన

C) వంటగది నుండి వచ్చే వ్యర్థమైన నీరు D) ఎరువులు

P.T.O.



schools.aglasem.com
aglasem.com

4) ఈ క్రింది వాటిలో ఏ ఆహార పరిరక్షణ పద్ధతి ద్వారా అప్పడాలను తయారు చేస్తారు ? ( )

A) శీతలీకరణము B) నిర్జలీకరణము

C) పాశ్చరీకరణము D) క్రిమి రహితము చేయుటము

5) వికాసము ఎల్లప్పుడూ ఈ క్రింది పద్ధతిలోనే జరుగుతుంది ( )

A) పాదం నుండి తలకు B) తల నుండి పాదమునకు

C) నడుము నుండి తలకు D) పాదం నుండి నడుమునకు

III. ఈ క్రింది వాటిని జతపరచుము. **(5×1=5 మార్కులు)**

| A | | B |
|---|---|---|
| 1) పిండి పదార్థాలు | ( ) | ఎ) బెల్లం |
| 2) మాంసకృత్తులు | ( ) | బి) పండ్లు మరియు కూరగాయలు |
| 3) విటమిన్లు మరియు ఖనిజ లవణాలు | ( ) | సి) ధాన్యాలు |
| 4) క్రొవ్వులు | ( ) | డి) పప్పులు |
| 5) చక్కెరలు | ( ) | ఇ) నూనెలు |

IV. ఈ క్రింది వాక్యములు **తప్పో/ఒప్పో** తెలుపుము. **(5×1=5 మార్కులు)**

1) మొలకెత్తించటం వల్ల ఆహారంలోని పోషకాలు పెరుగుతాయి. (ఒప్పు/తప్పు)

2) గ్రంథాలయం మానవ వనరునకు ఒక ఉదాహరణ. (ఒప్పు/తప్పు)

3) పాలను నిల్వ చేయుటకు పాశ్చరీకరణ పద్ధతిని వాడతారు. (ఒప్పు/తప్పు)

4) మశూచి టీకాను 3 – 4 నెలల వయస్సు ఉన్న పిల్లలకు ఇస్తారు. (ఒప్పు/తప్పు)

5) పెట్టుబడి అంటే మన పొదుపు వర్ధిల్లే విధానం అని అర్థము. (ఒప్పు/తప్పు)



schools.aglasem.com
AglaSem Earn while Learn Program. Send your papers and get paid.
Contact: support@aglasem.com
aglasem.com